# జనజీవన స్రవంతిలో కలవండి

భద్రత, శాంతిని కాపాడుతూ, తెలంగాణ పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగాలని ఆశిస్తున్నా. తీవ్రవాదం, ఉగ్రవాదం, సంఘ విద్రోహ కార్యకలాపాలు, మతతత్వ ఆందోళనలు, వైట్ కాలర్ నేరాలు, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, కల్తీ ఆహారాలు, గుట్కాలు, మట్కాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు రాష్ట్రంలో పెరగనివ్వకుండా అహర్నిశలు శ్రమిస్తూ తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శంగా నిలిచారు. నేరం చేసి తప్పించుకోలేమన్న పరిస్థితిని సృష్టించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పెంచిన తెలంగాణ పోలీస్ శాఖను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. తెలంగాణలో డ్రగ్స్ మహమ్మారిని పూర్తిగా నిర్మూలించే లక్ష్యంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'ఈగల్' వింగ్ సమర్థవంతంగా తన బాధ్యతలు నిర్వర్తిస్తుంది. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలి అనేది మా ప్రభుత్వ సంకల్పం. ఇందుకోసం పోలీస్ శాఖకు పూర్తి స్వేచ్ఛతోపాటు విస్తృత అధికారాలు ఇచ్చాం. డ్రగ్స్ దందా వెనక ఎంతటి వారున్నా వదిలిపెట్టొద్దు అనే ఆదేశాలను జారీ చేశాం. ఒకప్పటితో పోలిస్తే నేరాల స్వభావం మారుతోంది. సైబర్ నేరాలు, డిజిటల్ మోసాలు, మార్ఫింగ్ కంటెంట్, డ్రగ్స్, హ్యూమన్ ట్రాఫికింగ్ వంటి కొత్త తరహా నేరాలు పోలీసులకు సవాలుగా మారుతున్నాయి.

**సైబర్ క్రైమ్ పెరిగింది**

మానవ నేరాలను మించి సైబర్ క్రైమ్ వార్తలు పత్రికల్లో ఎక్కువ కనిపిస్తున్నాయి. టెక్నాలజీ రూపంలో ఎదురవుతున్న సవాళ్లకు టెక్నాలజీతోనే తెలంగాణ పోలీసులు సమాధానం చెబుతున్న తీరు భేష్. సాంకేతికత వినియోగంలో తెలంగాణ పోలీసులు అందరికంటే ముందంజలో ఉండటం మనకు గర్వకారణం. సైబర్ నేరాలను ఎదుర్కొనేందుకు డీజీపీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో 'సైబర్ సెక్యూరిటీ బ్యూరో'ను ఏర్పాటు చేశాం. ఈ విభాగం అత్యంత సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ దేశంలో ది బెస్ట్ గా నిలిచింది. సైబర్ నేరగాళ్ళను అరికట్టడానికి అంతర్ రాష్ట్ర ఆపరేషన్లు సైతం నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసులకు యావత్ దేశం సెల్యూట్ చేస్తోంది. తీవ్రవాదం, మావోయిస్టు కార్యకలాపాలు గతంలో రాష్ట్రంలో విస్తృతంగా జరిగేవి. కానీ నేడు పోలీస్ శాఖ చర్యల వల్ల శాంతి నెలకొంది. మావోయిస్టు ఉద్యమంలో ఉన్న అజ్ఞాత నాయకులను జనజీవన స్రవంతిలో కలవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇటీవల కొందరు మావోయిస్టు కీలక నాయకులు లొంగిపోయిన విషయం మీ అందరికీ తెలుసు. అజ్ఞాతంలో ఉన్న మిగిలిన మావోయిస్టులు కూడా జనజీవన స్రవంతిలో కలిసిపోవాలి. దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలి.

**మహిళా ఐపీఎస్‌లకు కీలక పదవులతో దేశానికి ఆదర్శం..**

ప్రజా సంక్షేమం పట్ల నిబద్ధతతో పని చేసిన అధికారుల కృషిని మా ప్రభుత్వం గుర్తించింది. పోలీసు శాఖలోని పలు కీలక విభాగాల్లో అర్హత కలిగిన మహిళా ఐపీఎస్ అధికారులకు పోస్టింగులు ఇచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచింది. తెలంగాణ పోలీసు అకాడమీ, జైళ్ల శాఖ, ఎస్ఐబీ, ఏసీబీ, సీఐడీ, విజిలెన్స్, ఆర్మ్‌డ్ రిజర్వ్, సీసీఎస్, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలకు మహిళా ఐపీఎస్‌ల సారథ్యం వహించడం మా ప్రభుత్వానికి గర్వకారణం. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ఈ కీలక పోలీసు కమిషనరేట్లలో జోన్ డీసీపీలుగా ఏడుగురు మహిళా అధికారులే. రెండేసి కీలక విభాగాలను సైతం సమర్థవంతంగా నడిపిస్తున్న మహిళా ఐపీఎస్ అధికారులను చూసి తెలంగాణ గర్విస్తోంది. పోలీసు ఉద్యోగమంటే కత్తి మీద సాము వంటిదే.

పోలీసులకు ప్రతి క్షణం పరీక్షే, ప్రతి దినం పోరాటమే. ఒకవైపు నేరాల అదుపు, మరోవైపు నేరాల విచారణ, ట్రాఫిక్ నియంత్రణ, పగటి గస్తీ, రాత్రి గస్తీ, బందోబస్తు, వీఐపీ రక్షణ.. ఇలా సవాలక్ష బాధ్యతలతో విరామం లేకుండా పని చేస్తూ మనమందరం ప్రశాంతంగా జీవించేందుకు తమ జీవితాలను త్యాగం చేస్తుంటారు. ఇంతటి కఠినమైన సవాళ్లతో బాధ్యతలు నిర్వర్తిస్తున్న పోలీసులకు ఎటువంటి కష్టం రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు 16 వేల మంది కానిస్టేబుల్స్, ఎస్ఐలను రిక్రూట్ చేసింది. రాజకీయ జోక్యం లేకుండా పోలీసులు స్వేచ్ఛగా విధులు నిర్వర్తించే పరిస్థితులు కల్పించాం.

**తెలంగాణలో అత్యధిక నష్టపరిహారం**

సంఘ విద్రోహ శక్తులు, తీవ్రవాదులు, ఉగ్రవాదుల దాడుల్లో వీరమరణం పొందిన లేదా గాయపడి, అంగవైకల్యం పొందిన పోలీసు అధికారులు, సిబ్బందికి, దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో అత్యధిక నష్టపరిహారం అందించాం. విధినిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం, వారి పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్లల్లో ఉచిత విద్య, వైద్యం, బస్ పాస్ సౌకర్యం తదితర పథకాలను అందజేస్తున్నాం. మెడికల్ సీట్ల లోను పోలీస్ అమరుల పిల్లలకు ప్రత్యేకంగా సీట్లను కేటాయిస్తున్నాం.

**కానిస్టేబుల్ ప్రమోద్ కుంబానికి భారీ ఆర్థికసాయం**

తీవ్రవాదుల, ఉగ్రవాదుల హింసలో చనిపోయిన వారికి అందించే ఎక్స్ గ్రేషియాను కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐల వరకు కోటి రూపాయలను, ఎస్సై సీఐలకు కోటి 25 లక్షల రూపాయలను, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీలకు కోటి 50 లక్షల రూపాయలను, ఎస్పీలకు ఇతర ఐపీఎస్ అధికారులకు రెండు కోట్ల రూపాయలకు పెంచుతూ మా ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. మన ప్రాణానికి వారి ప్రాణాలను అడ్డుపెట్టే పోలీసుల రుణం ఏమిచ్చినా తీరదు. సమాజ శ్రేయస్సే ఊపిరిగా విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఆ బాధ్యతతోనే పోలీసు సిబ్బంది పిల్లలకు ప్రత్యేక విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చాం. అందులో భాగంగా పోలీసుల పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందించే ఉద్దేశంతో రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ను ప్రారంభించాం. ఇందులో 50 శాతం సీట్లు పోలీస్ సిబ్బంది పిల్లలకు, మిగతా 50 శాతంసాధారణ పౌరుల పిల్లలకు కేటాయించాం.

**క్రీడాకారులకు ఉద్యోగాలిచ్చి గౌరవం**

ఒలంపియన్, బాక్సర్ నిఖత్ జరీన్, వరల్డ్ కప్ విన్నర్ క్రికెటర్ మహమ్మద్ సిరాజ్ కు డీఎస్పీగా ఉద్యోగాలు ఇచ్చి తెలంగాణ పోలీసుల ప్రతిష్టతను పెంచాం. పోలీస్ శాఖ గౌరవం పెరిగితే రాష్ట్ర ప్రతిష్ట పెరుగుతుంది. పోలీస్ శాఖ ఇదే పనితీరును కొనసాగిస్తూ దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని కోరుకుంటున్నాను. పారదర్శకత, జవాబుదారీతనం, నైతిక విలువలు పాటించడం పోలీసింగ్ కు మూల స్థంభాలు. ఇవే సమాజాన్ని పోలీసులకు దగ్గరికి చేయడంతోపాటు పోలీస్ శాఖపై నమ్మకాన్ని పెంపొందిస్తాయి. కాబట్టి పోలీసులు తమ వృత్తి నిర్వహణలో వీటిని పాటించడానికి ప్రయత్నించాలి. ప్రజల సమస్యల పరిష్కారం, నేరాల నిరోధం, పోలీస్ శాఖపై నమ్మకం పెంచేలా మీ బాధ్యతలు ఉండాలి. సమాజానికి దగ్గరగా ఉండే పోలీసింగ్ మోడల్ ను అనుసరించాలి. ముఖ్యంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అనేవి అత్యంత ప్రాధాన్యతో కూడిన అంశం. సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగిన ఈ కాలంలో పోలీసుల ప్రతి అడుగు, మాట జాగ్రత్తగా ఉండాలి. 'ఫ్రెండ్లీ పోలీసింగ్' అంటే చట్టాన్ని గౌరవించే పౌరుల కోసమే, చట్టాన్ని ఉల్లంఘించే వారికి కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ప్రజాస్వామ్య పాలనలో ప్రజల హక్కులను కాపాడుతూ, వారి సమస్యలను తెలియజేసేందుకు చేపట్టే నిరసన కార్యక్రమాలకు పోలీసులు అనుమతి ఇస్తూనే, ఈ సందర్భంలో సాధారణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎంతో సున్నితంగా వ్యవహరించాలి. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని' సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# శాంతిభద్రతలు ఉంటేనే రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ

అతిపెద్ద పెట్టుబడుల్లో ఒకటి. ఇలాంటివి మరిన్ని రావాలంటే పోలీస్ వ్యవస్థ నిరంతరం అప్రమత్తంగా ఉండాలి" అని చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజాన్ని అణిచివేయడంలో ఏపీ పోలీసులది ప్రత్యేక గుర్తింపు అని ప్రశంసించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులకు ముఖ్యమంత్రి నివాళులు అర్పించారు. "1959 అక్టోబర్ 21న లధఖ్‌లో చైనా సైనికులతో వీరోచితంగా పోరాడి 10 మంది జవాన్లు ప్రాణత్యాగం చేశారు. వారి స్ఫూర్తితోనే ఏటా ఈ రోజును పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా జరుపుకుంటున్నాం. ఈ ఏడాది దేశవ్యాప్తంగా 192 మంది పోలీసులు విధి నిర్వహణలో అమరులయ్యారు. ప్రజల రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెడుతున్న పోలీసులు చేసేది కేవలం ఉద్యోగం కాదు, అదొక నిస్వార్థ సేవ. వారి త్యాగాలను స్మరించుకుంటూ స్ఫూర్తి పొందాలి" అని అన్నారు. సమాజంలో నేరాల స్వరూపం మారుతోందని, ముఖ్యంగా రాజకీయ ముసుగులో కొత్త తరహా నేరగాళ్లు పుట్టుకొస్తున్నారని చంద్రబాబు హెచ్చరించారు. "సమాజంలో అశాంతి సృష్టించి లబ్ధి పొందడమే లక్ష్యంగా కొందరు పనిచేస్తున్నారు. వీళ్లు సాధారణ నేరగాళ్ల కంటే ప్రమాదకరం. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ ప్రయోజనం పొందాలని చూస్తున్నారు. పాస్టర్ ప్రవీణ్ మరణం, జీడీ నెల్లూరులో అంబేద్కర్ విగ్రహ దహనం వంటి ఘటనల్లో వాస్తవాలను దాచిపెట్టి, మత ఘర్షణలు సృష్టించేందుకు ప్రయత్నించారు. సీసీ కెమెరాల వల్ల నిజాలు బయటపడ్డాయి. కల్తీ మద్యం విషయంలోనూ ఇలాగే దుష్ప్రచారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు," అని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ద్వారా సాగే వ్యక్తిత్వ హననం, అసత్య ప్రచారాలు పోలీసులకు పెను సవాలుగా మారాయని పేర్కొన్నారు.

మారుతున్న కాలానికి అనుగుణంగా పోలీసు శాఖను సాంకేతికంగా బలోపేతం చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. "నేరగాళ్లు అప్‌డేట్ అవుతుంటే, వారిని పట్టుకోవడానికి పోలీసులు మరింత అప్‌డేట్‌గా ఉండాలి. అందుకే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి 50 మీటర్లకు ఒక సీసీ కెమెరా ఏర్పాటు చేస్తున్నాం. ఇది పోలీసులకు మూడో కన్నులా పనిచేస్తుంది. డ్రోన్లు, ఫోన్ సిగ్నల్స్, గూగుల్ టేకవుట్ వంటి టెక్నాలజీని వినియోగించి నేరాలను ఛేదిస్తున్నారు. అడవుల్లో గంజాయి తోటలను, ఎర్రచందనం స్మగ్లర్లను గుర్తించడానికి డ్రోన్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ఈగల్, శక్తి బృందాల ఏర్పాటుతో ఏపీ పోలీస్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది" అని అభినందించారు.

పోలీసుల సంక్షేమానికి, వారి కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. "పోలీసుల గౌరవం పెంచడంతో పాటు వారి కుటుంబ సంక్షేమ బాధ్యత మాది. పోలీసుల వైద్య సేవల కోసం 16 నెలల్లో రూ.33 కోట్లు విడుదల చేశాం. మరణించిన 171 మంది పోలీసులకు బీమా కింద రూ.23 కోట్లు అందించాం. ప్రభుత్వ ఉద్యోగులకు ఒక డీఏ మంజూరు చేయాలని నిర్ణయించాం. పోలీసులకు ఒక సరెండర్ లీవ్‌ను రెండు విడతల్లో చెల్లిస్తాం. 6,100 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తిచేశాం. శాఖాపరమైన పదోన్నతులు కూడా సకాలంలో అందిస్తాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యంపై కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి

హైదరాబాద్ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన బస్తీ దవాఖానాలు ప్రస్తుతం సమస్యలతో సతమతం అవుతున్నాయని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బస్తీ దవాఖానాలను పట్టించుకోవడంలేదని విమర్శించారు. నిరుపేదలకు వైద్య సేవలను అందించే సదుద్దేశంతో తమ ప్రభుత్వం ఈ బస్తీ దవాఖానాలపై కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని మండిపడ్డారు. ఈ మేరకు ఈ రోజు ఖైరతాబాద్ లోని బస్తీ దవాఖానాను మాజీ మంత్రి కేటీఆర్ సందర్శించారు. అక్కడి వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాలుగు నెలలుగా తమకు జీతాలు రావడంలేదని అక్కడి మహిళా వైద్యురాలు కేటీఆర్ కు తెలిపారు. ఓల్డ్ లింగంపల్లి బస్తీ దవాఖానాలోనూ ఇదే సమస్య నెలకొందని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. ఇక్కడి వైద్యులకు కూడా నాలుగు నెలలుగా జీతాలు అందడంలేదని చెప్పారు. ఓల్డ్ లింగంపల్లిలోని బస్తీ దవాఖానాను హరీశ్ రావు సందర్శించారు. వైద్యులు, అక్కడికి వచ్చిన రోగులతో ఆయన మాట్లాడారు. మరోవైపు, బోరబండలోని వినాయకరావు నగర్ లో ఉన్న బస్తీ దవాఖానాను మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఈ రోజు ఉదయం సందర్శించారు. అక్కడి వైద్యులతో హెల్త్ చెకప్ చేయించుకున్నారు. వైద్యులు, రోగులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిరుపేదల చెంతకే వెళ్లి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో కేసీఆర్ సూచనలతో బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేశామని ఆయన గుర్తుచేసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక బస్తీ దవాఖానాలను ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యం చేస్తోందని ఆయన ఆరోపించారు. వైద్యులకు నాలుగు నెలల నుంచి జీతాలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతోందని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మండిపడ్డారు.

# శబరిమల బంగారం కేసు వెనుక భారీ కుట్ర: హైకోర్టు

శబరిమల అయ్యప్ప దేవాలయంలోని విగ్రహాల బంగారం తాపడం బరువులో వ్యత్యాసం కేసులో ఏదైనా కుట్ర జరిగిందా అనే దర్యాప్తు చేయాలని కేరళ హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఉన్ని కృష్ణన్ పొట్టి వెనుక భారీ శక్తులే ఉన్నాయని అనుమానం వ్యక్తం చేసింది. ఈ కేసులో వేగవంతమైన, కచ్చితమైన దర్యాప్తు జరగాలని సిట్‌ను జస్టిస్ రాజా విజయరాఘవన్ వి, జస్టిస్ కేవీ జయకుమార్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది. మంగళవారం ఈ కేసును సంబంధించిన సిట్ తన తాత్కాలిక నివేదికను సీల్డ్ కవర్‌లో కోర్టుకు సమర్పించింది. మరోవైపు దర్యాప్తు గోప్యతను కాపాడేందుకు హైకోర్టు సుమోటోగా కొత్త పిటిషన్‌ను నమోదు చేయాలని నిర్ణయించింది. దీనిలో ప్రస్తుత పిటిషన్‌లోని ఉన్నికృష్ణన్ పొట్టి, స్మార్ట్ క్రియేషన్స్ సంస్థ మినహాయించాలని, బదులుగా ప్రభుత్వాన్ని, ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు, పోలీసులను చేర్చాలని ధర్మాసనం స్పష్టం చేసింది. బంగారం దొంగతనం జరిగిన సమయంలో ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు అధ్యక్షుడు, కమిషనర్ తీసుకున్న చర్యలు అనుమానాస్పదంగా ఉన్నాయని పేర్కొంది. దేవస్థానం బోర్డు అధ్యక్షుడు, ఉన్నికృష్ణన్ పొట్టికు అనుకూలంగా తీసుకున్న నిర్ణయాన్ని తేలికగా తీసుకోలేమని తెలిపింది. దేవస్థానం మాన్యువల్ ఉల్లంఘనలపై కూడా తీవ్ర అనుమానాలు ఉన్నాయని చెప్పింది.

ఈ క్రమంలో గత రెండు సంవత్సరాల్లో జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు, కుట్రలను పూర్తిగా పరిశీలించాలని సిట్‌ను ధర్మాసనం ఆదేశించింది. సుమారు 500 గ్రాముల బంగారం ఎక్కడికి వెళ్లిందో దేవస్థానం అధికారులకే తెలిసి ఉండవచ్చని కూడా కోర్టు వ్యాఖ్యానించింది. ఉన్నికృష్ణన్ పొట్టి ఉద్దేశాలు సరైనవి కాదని, అన్ని సంబంధిత పత్రాలు పరిశీలించి తుది నివేదిక సమర్పించాలని సిట్‌కు సూచించింది. ఈ కేసు కేవలం కేరళ పోలీసుల ప్రతిష్ఠకే కాకుండా, హైకోర్టు నమ్మకానికీ సంబంధించినదని బెంచ్ పేర్కొంది. కేసు విచారణ వచ్చే నెలలో మళ్లీ జరుగుతుంది.

ప్రస్తుతం శబరిమల దేవాలయంలో విలువైన వస్తువుల లెక్కింపును రిటైర్డ్ జడ్జి జస్టిస్ కేటీ శంకరన్ నేతృత్వంలో కొనసాగుతోంది. విజిలెన్స్ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగానే హైకోర్టు సిట్‌ను ఏర్పాటు చేసింది. ఇదిలా ఉండగా, బెంగళూరులోని ఉన్నికృష్ణన్ పొట్టి స్నేహితుడు అనంత సుబ్రహ్మణ్యన్‌ను సోమవారం కేరళకు తీసుకొచ్చి సిట్ ప్రశ్నించింది. విజిలెన్స్ నివేదికలో కూడా సుబ్రహ్మణ్యన్ పేరు ఉంది.

అసలు ఏంటీ ఈ వివాదం?

శబరిమలలో గర్భగుడి ముందున్న ద్వారపాలక విగ్రహాలపై బంగారు పూత పూసిన రాగి తాపడాలను 2019లో మరమ్మతుల నిమిత్తం తొలగించడం జరిగింది. వాటిని సరిచేయించి కొత్త బంగారు పూత తాపడాలను అందిస్తానని ఉన్నికృష్ణన్ అనే దాత తీసుకెళ్లారు. ఈ పనిని చెన్నైలోని ఓ సంస్థకు అప్పగించారు. 2019లో వాటిని తొలగించే సమయంలో తాపడాల బరువు 42.8 కిలోలుగా ఉన్నట్లు రికార్డుల్లో ఉంది. అయితే, ఆ తాపడాలను తమ వద్దకు తెచ్చినప్పుడు బరువు 38.28 కిలోలు మాత్రమే ఉందని సదరు కంపెనీ పేర్కొంది. అంతేగాక, ఆలయం నుంచి తాపడాలను తొలగించిన దాదాపు 40 రోజుల తర్వాత వాటిని చెన్నైలోని కంపెనీకి అందించినట్లు సమాచారం. ఈ పరిణామాలపై ఇప్పటికే హైకోర్టు పలు అనుమానాలు వ్యక్తంచేసింది. ఉన్నట్లుండి తాపడాల బరువు 4.524 కేజీలు తగ్గడాన్ని తీవ్రంగా పరిగణించింది. వీటిని తిరిగి అమర్చినప్పుడు ఎందుకు బరువును సరిచూడలేదని ప్రశ్నించింది. ఈ వ్యవహారంపై క్రిమినల్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేయాలని రాష్ట్ర పోలీసులను ఆదేశించింది.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భారీగా నామినేషన్లు

చాలా మంది పోటీ వచ్చినప్పటికీ చివరి వరకు అన్ని కాలిక్యులేషన్స్ వేసుకొని దీపక్‌రెడ్డికే బీజేపీ అధినాయకత్వం ఛాన్స్ ఇచ్చింది. కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్ పోటీలో ఉంటే, బీఆర్ఎస్ తరపున మాగంటి గోపీనాథ్ భార్య సునీత బరిలో నిలబడ్డారు. ఇక్కడ అధికారికంగా ఎన్ని నామినేషన్లు పడ్డా సరే పోటీ మాత్రం ఈ ముగ్గురు అభ్యర్థుల మధ్యే ఉంటుంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికను అన్ని పార్టీలు చాలా సీరియస్‌గా తీసుకున్నాయి. అందుకే ప్రభుత్వాన్ని ఎన్ని విధాలుగా ఇరుకున పెట్టాలో అని ప్రతిపక్షాలు ఎదురు చూస్తున్నాయి. వారిని తమవైపు తిప్పుకోవాలని ప్రయత్నిస్తున్నాయి. హైడ్రాతో ఇబ్బంది పడ్డవాళ్లు. ప్రభుత్వ పథకాలు అందని వారిని టార్గెట్ చేస్తూ వారంతా తమకు ఓటు వేసేలా ఒప్పించే వ్యూహాల్లో ఉన్నాయి. కానీ ప్రభుత్వం తమకు అనుకూలమైన అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యత్నిస్తున్నాయి. గత రెండేళ్లుగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అనుసరిస్తున్న విధానాలు, గత పదేళ్లుగా ప్రజలు పడిన ఇబ్బందులు గుర్తు చేస్తూ ప్రచారం చేస్తున్నాయి. ఇలా ఎవరికి తోచినట్టు వాళ్లు ప్రజల మనసులు గెలుచుకునేందుకు పావులు కదుపుతుంటే న్యూట్రల్‌గా ఉన్న వాళ్లు, అన్ని పార్టీలపై కోపం ఉన్న వాళ్లు, ప్రభుత్వాన్ని వ్యతిరేకించే వాళ్లు కూడా జూబ్లీహిల్స్ బరిలో ఉండేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వం చెప్పినట్టు ఇంత వరకు ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్ ఇవ్వడం లేదని ఆరోపించిన నిరుద్యోగులు జూబ్లీహిల్స్‌లో నామినేషన్ వేసినట్టు వార్తలు వస్తున్నాయి. ప్రభుత్వం నిర్మిస్తున్న ట్రిపుల్ ఆర్ బాధితులు కూడా నామపత్రాలు వేసినట్టు తెలుస్తోంది. ఇలా బాధితులంతా బరిలో ఉండి గేమ్‌ఛేంజర్‌గా మారి తమ సత్తా చాటాలని చూస్తున్నాయి. ఇలా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో భారీగా నామినేషన్లు దాఖలు అయినట్టు సమాచారం. వందకుపైగా దాదాపు 150 వరకు నామినేషన్లు వచ్చాయని అధికారులు చెబుతున్నారు.

భారీగా వచ్చిన నామినేషన్లు నేడు అధికారులు పరిశీలిస్తారు. వాటిలో రూల్స్‌కు అనుగుణంగా ఉన్న వాటిని ఉంచుతారు మిగతా వాటిని తిరస్కరిస్తారు. ఇలా కొన్నింటిని తిరస్కరించిన తర్వాత కొన్ని ఫైనలైజ్ అవుతాయి. అప్పుడు కూడా అక్టోబర్ 24 వరకు ఎవరైనా ఉపసంహరించుకునే ఛాన్స్ ఉంది. అప్పుడు కూడా కొందరు తమ నామినేషన్ వెనక్కి తీసుకున్న అనంతరం మిగిలిన వాళ్లు తుది పోటీదారులుగా ప్రకటిస్తారు. వారిలో గుర్తింపు పొందిన పార్టీల నుంచి బీఫామ్ ఇచ్చి పోటీ చేస్తున్న వారికి పార్టీ గుర్తును ఇస్తారు మిగతా వాళ్లకు వారు ఎంపిక చేసుకున్న గుర్తులను అధికారులు కేటాయిస్తారు. వీళ్లకు నవంబర్ 11న పోలింగ్ జరగనుంది.

## ఏ శనివారం వస్తారో చెప్పాలి.?

తాను ప్రమాణం చేస్తానని, దీనికి హరీష్ రావు సిద్ధమేనా? అని మంత్రి సవాల్ చేశారు. 'సిద్దిపేటలోని శ్రీవెంకటేశ్వర ఆలయంలో ప్రమాణం చేద్దామా? సెంటిమెంట్‌గా భావించే దేవుడిపై హరీష్ రావు ప్రమాణం చేయగలడా? తడిబట్టలతో ఇద్దరం ప్రమాణం చేద్దామా? నా తల్లిదండ్రులపై నేను ప్రమాణం చేస్తాను, సీఎం రేవంత్ రెడ్డి అనుమతి తీసుకొని నేను వస్తాను. నీ (హరీష్) ఆరోపణలు నిజమని ప్రమాణం చేయగలవా? ఏ శనివారం వస్తారో చెప్పాలి. మా సవాల్‌ను హరీష్ స్వీకరించాలి. మంత్రి కొండా సురేఖ కుమార్తె, మా అందరికీ బిడ్డ లాంటిదే' అని మంత్రి అడ్లూరి అన్నారు. అనుచిత వ్యాఖ్యలపై బేషరతుగా హరీష్ రావు క్షమాపణ చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. మంత్రివర్గ సమావేశంలో జరగని వాటిని జరిగాయని తప్పుడు ప్రచారం చేయడం అత్యంత దుర్మార్గమని అడ్లూరి ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ అంటే అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ పార్టీ అంటూ ధ్వజమెత్తారు. 2014 నుంచి 2023 మధ్య పదేళ్లలో తెలంగాణలో పోలీస్ రాజ్యం నడిచిందని దుయ్యబట్టారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ సోషల్ మీడియా యాక్టివిస్టులపై దాదాపు 600కి పైగా కేసులు నమోదు చేశారని తెలిపారు. అలాగే, ఉస్మానియా విద్యార్థులపై కేసీఆర్ ప్రభుత్వం క్రూరంగా ప్రవర్తించిందని విమర్శించారు. రైతుల చేతులకు సంకెళ్లు వేయించిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదని విమర్శించారు. "పదేళ్లు పాటు మేమే రాజులం తామే మంత్రులం అన్నట్టు వ్యవహరించారు' అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ క్రమంలో కేసీఆర్ కుటుంబంపై కవిత చేసిన వ్యాఖ్యలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

బెంగళూరు రోడ్లపై ఉన్న గుంతలన్నింటినీ వారం రోజుల్లో పూడ్చేయాలి: సీఎం సిద్ధరామయ్య అదేశాలు

## బెంగళూరులో రోడ్లపై గుంతలను వారం రోజుల్లోగా పూడ్చాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన సీఎం సిద్ధరామయ్య

: బెంగళూరులో రోడ్ల దుస్థితిపై విమర్శలు వ్యక్తమవుతున్న వేళ కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కీలక నిర్ణయం తీసుకున్నారు. నగరంలో ఉన్న రోడ్లపై ఉన్న గుంతలన్నింటినీ వారం రోజుల్లోగా పూడ్చేయాలని అధికారులను ఆదేశించారు. గాంధీనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో పలు రోడ్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన సిద్ధరామయ్య ఈ ఏడాది వర్షాలు ఎక్కువగా పడటంతో రహదారుల మరమ్మతుల పనులు ఆలస్యం అవుతున్నాయని పేర్కొన్నారు. గుంతల సమస్యను నివారించేందుకు నగరంలో వివిధ చోట్ల వైట్ టాపింగ్ పనులు జరుగుతున్నాయని దీని వల్ల 25 నుంచి 30 ఏళ్ల వరకు రోడ్లకు ఎలాంటి సమస్యలు ఉండవని అన్నారు. కొంతకాలంగా బెంగళూరు రహదారుల దుస్థితి, ట్రాఫిక్ సమస్యలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బయోకాన్ ఛైర్‌పర్సన్ కిరణ్ మజుందార్ షా, ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్‌వో మోహన్‌దాస్ వంటి ప్రముఖులు కూడా ఈ సమస్యలను లేవనెత్తారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యేలకు రూ.8 వేల కోట్ల నిధులను విడుదల చేసినట్లు సిద్ధరామయ్య తెలిపారు. ఇప్పటికే బెంగళూరులోని ఐదు కార్పొరేషన్ల పరిధుల్లో గుంతల రోడ్ల మరమ్మత్తు పనులను పూర్తిచేయడానికి అక్టోబర్ 31ని చివరి తేదీగా నిర్ణయిస్తూ సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఇదిలా ఉండగా బెంగళూరులోని రోడ్ల దుస్థితిపై వివాదం కొనసాగుతున్న వేళ కీలక పరిణామం జరిగింది. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను బయోకాన్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షా విడివిడిగా కలిశారు. దీపావళి సందర్భంగా తొలుత సీఎం అధికారిక నివాసంలో సిద్ధరామయ్యను కలిసిన మజుందార్, పండుగ శుభాకాంక్షలు చెప్పారు. ఈ మేరకు సీఎం కార్యాలయం ఎక్స్ వేదికగా వెల్లడించింది. అనంతరం డిప్యూటీ సీఎం ఇంటికి వెళ్లిన మజుందార్ డీకేతో భేటీ అయ్యారు. తన మేనల్లుడి వివాహానికి డీకేను ఆహ్వానించారు కిరణ్ మజుందార్. అయితే భేటీ అనంతరం కిరణ్ మజుందార్ షా మీడియాతో మాట్లాడకుండానే అక్కడి నుంచి వెళ్లిపోయారు. కొద్ది సమయానికి వారి సమావేశం గురించి డీకే తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. బెంగళూరు పురోగతి, సృజనాత్మక, కర్ణాటక అభివృద్ధి మార్గాలపై మజుందార్‌తో చర్చించినట్లు సమావేశం తర్వాత శివకుమార్ ఎక్స్ వేదికగా తెలిపారు. ఇటీవల బయోకాన్ పార్క్‌కు వచ్చిన ఓ విదేశీ విజటర్ బెంగళూరులోని రోడ్లు, చెత్తపై చేసిన వ్యాఖ్యలతో తాను ఇబ్బందిపడినట్లు మజుందార్ ఎక్స్ వేదికగా పేర్కొనడంతో వివాదం చెలరేగింది. మజుందార్ రోడ్లను అభివృద్ధి చేయాలనుకుంటే చేయొచ్చని శివకుమార్ వ్యంగ్యంగా బదులిచ్చారు. వ్యక్తిగత అజెండాతోనే ఆమె ఈ విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ క్రమంలో ఆమెకు పలువురు పారిశ్రామికవేత్తలు మద్దతుగా నిలిచారు. సమస్యకు పరిష్కారం వెతకడం మానేసి రాజకీయాలు చేస్తున్నారంటూ హర్ష్ గొయెంకా అసహనం వ్యక్తంచేశారు. బెంగళూరు కోసం గళమెత్తే వారిపై దాడులు చేసే ట్రెండ్ సరికాదని, దాన్ని మానుకోవాలని ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్ఓ మోహన్‌దాస్ పాయ్ ఓ ప్రకటనలో తెలిపారు.

## 'పారిశ్రామికాభివృద్ధి పేరుతో ఇకపై బిహారీలను మోసం చేయలేరు'-

బిహార్‌లో పారిశ్రామిక అభివృద్ధి గురించి ఇటీవల కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ ఘాటుగా స్పందించారు. బిహార్‌లో పారిశ్రామికాభివృద్ధి పేరుతో ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'బిహార్‌లో 20 ఏళ్లు ప్రభుత్వాన్ని నడిపిన తర్వాత కూడా హోంమంత్రి సాకులు చెబుతున్నారు. ఫ్యాక్టరీ గుజరాత్‌లోనే పెడతామని అంటారు. కానీ అక్కడ పని చేసే కార్మికులు బిహార్ నుంచి వస్తారని చెబుతున్నారు. బిహారీలు ఇకపై ఈ మోసాలకు లోనుకారు' అని పోస్ట్‌లో రాసుకొచ్చారు. అమిత్ షా మాట్లాడిన వీడియోతో సహా పోస్ట్ చేశారు.

## ట్రంప్-పుతిన్ బుడాపెస్ట్ భేటీ వాయిదా- కారణం ఏమిటంటే?

: హంగరీలోని బుడాపెస్ట్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ జరగాల్సిన భేటీ వాయిదా పడింది. అమెరికా, రష్యా విదేశాంగ మంత్రులు మార్కో రూబియో, సెర్గీ లావ్రోవ్‌తో ఫోన్‌లో మాట్లాడిన తరువాత ఈ ట్రంప్-పుతిన్ సమావేశం వాయిదా వేసినట్లు వైట్ హౌస్ వర్గాలు తెలిపాయి. రష్యా- ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడమే లక్ష్యంగా జరగాల్సిన ఈ సమావేశం ఎందుకు వాయిదా పడిందన్న వివరాలు ఇంకా తెలియరాలేదు. సోమవారం రూబియో, లావ్రోవ్‌లు ఫోన్‌లో మాట్లాడుకున్నారు. యుద్ధానికి శాశ్వత పరిష్కారం కోసం రష్యా, అమెరికా అధ్యక్షులు భేటీ కావడం, ఇరుదేశాల మధ్య సహకారానికి సంబంధించిన వివరాలను లావ్రోవ్‌కు రూబియో చెప్పినట్లు స్టేట్ డిపార్ట్‌మెంట్ తెలిపింది. అయితే రష్యా- ఉక్రెయిన్ యుద్ధం శాంతియుతంగా పరిష్కరించే విషయంపై వీరి మధ్య భేదాభిప్రాయాలు ఏర్పడినట్లు తెలుస్తోంది. అందుకే ట్రంప్- పుతిన్‌లు వచ్చే వారం భేటీకి సంబంధించి రూబియో సిఫార్సు చేసేందుకు ఇష్టపడలేదని సమచ్ఛారం. అయితే ఇరుదేశాల మంత్రులు ఈ వారంలో మళ్లీ మాట్లాడుకునే అవకాశం ఉందన్నారు.

## ఆర్చరీ ప్రపంచ కప్ ఫైనల్లో ఉనికి చాటుకొని క్రీడా రంగంలో ఓ పేజీని సృష్టించుకున్న వెన్నం జ్యోతి సురేఖ...



తొలి సమయం డెస్క్ హైదరాబాద్ అక్టోబర్ 19: చైనాలోని నాన్ జింగ్ లో జరిగిన ప్రతిష్టాత్మక ప్రపంచ కప్ ఫైనల్లో భారత్ అగ్ర సమ్మేళనం ఆర్చరీలో కాంస్య పథకాన్ని గెలుచుకోవడం ద్వారా మరో మైలు రాయిగా నిలిచింది, ఉత్కంటభరిత మ్యాచ్ లో జ్యోతి 150-145స్కోర్ తో గ్రేట్ బ్రిటన్ కు చెందిన ఎల్లా గిబ్సన్ ను ఓడించింది. ఈ పోటీ ప్రపంచ కప్ ఫైనల్లో మొట్ట మొదటి 150/150 ప్రదర్శనగా నిలిచింది ఇది ప్రపంచ విలువిద్య లో కొత్త ప్రమాణాన్ని నెలకొల్పింది,ఈ విజయంతో జ్యోతి సురేఖ వెన్నం ప్రపంచ కప్ ఫైనల్ లోపథకం గెలిచిన మొదటి భారతీయ మహిళా కాంపౌండ్ ఆర్చర్ గా దేశానికి ఎనలేని గర్వాన్ని తెచ్చిపెట్టింది, ఈ కాస్యం పథకం జ్యోతి కెరీర్ లో 80వ పథకం,అంతర్జాతీయ విలువిద్యలో ఆమె చేసిన ప్రయాణానికి మరో అద్భుత అధ్యాయాన్ని జోడించింది. ఈ సందర్బంగా ఖమ్మం జిల్లా ఆర్చరి సెక్రెటరీ పుట్ట శంకరయ్య డి వైఎస్ ఓ తుంబూరి సునీల్ రెడ్డి వివిధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు జ్యోతి సురేఖకు అభినందనలు తెలిపారు

## కల్లు గీత సంఘము మండల కమీటీ ఎన్నిక





అధ్యక్ష కార్యదర్శులు డొనికెన రామన్న, చిర్ర సతీష్

తొలి సమయం నర్సింహులపేట అక్టోబర్ 21 :మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ఆవరణలో కల్లు గీత కార్మిక సంఘం ఐదో మండల మహాసభ సమావేశం నిర్వహించారు, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు యమగాని వెంకన్న, గౌని వెంకన్న హైజరై వీరి ఆధ్వర్యంలో మండల కల్లుగీత కార్మిక సంఘ నూతన కమిటీని ఏకగ్రీవం చేశారు. అధ్యక్షులు:- డొనికెని రామన్న ,ప్రధాన కార్యదర్శి:- చిర్ర సతీష్ ,ఉపాధ్యాక్షులు:- గుండగాని వెంకన్న ,కోశాధికారి:- దొంతు రాంముర్తిసహాయక కార్యదర్శి:-చలమల్ల వెంకన్న గౌరవ అధ్యక్షురాలు:- చలమల్ల యాదగిరి సోషల్ మీడియా కన్వీనర్:-కోల యాకయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, ప్రతి సొసైటీకి 5 ఎకరాలు భూమి ఇవ్వాలని, పెండింగ్ ఎక్స్గ్రేషియ విడుదల చేయాలని, గీతా వృత్తి రక్షణ కోసం 500 కోట్లతో కార్పోరేషన్ ఏర్పాటు చేసి గీతా వృత్తి చేసే ప్రతి కార్మికునికి మోటార్ బైక్, 50 ఏండ్లు నిండిన కార్మికులకు పెంచన్, గీతా కార్మికులకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ సందర్భంగా నూతన కల్లుగీత కార్మిక సంఘ అధ్యక్షుడు డొనికెన రామన్న మాట్లాడుతూ నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపుతు, కల్లుగీత కార్మిక సంఘం హక్కుల సాధన కోసం పోరాడతానని గీతా కార్మికుల ఐక్యత కోసం కృషి చేస్తానని తెలిపారు ,ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర సలహాదారు గునిగంటి మోహన,గౌడ కుల అధ్యక్షులు డొనికెన జంపన్న, సీతారాములు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

### విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కార్పెంటర్ అసోసియేషన్ నూతన మండల కమిటీ ఎన్నిక



తొలి సమయం తొర్రూర్ అక్టోబర్ 21విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కార్పెంటర్ అసోసియేషన్ నూతన మండల కమిటీ కార్పెంటర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు తంగళ్ళపెళ్ళి పూర్ణాచారి,గౌరవ అధ్యక్షులు అలుగోజు చంద్రశేఖరా చారి ఆధ్వర్యంలో కమిటీని మంగళవారం ఎన్నిక జరిగింది.నూతన అధ్యక్షులుగా అబ్బనపురి పూర్ణాచారి,కార్యదర్శిగా కల్లూరి సతీష్,కోశాధికారిగా రాపాక సోమేశ్వర్ చారి,ఉపాధ్యక్షులుగా కట్టోజు విక్రమాచారి,మునిగంటి వినయ్ కుమార్,సహాయ కార్యదర్శిగా కందుకూరి భాస్కరాచారి,మల్లోజు వరప్రసాద్, ప్రచార కార్యదర్శిగా మునిగంటి నాగరాజు ఎన్నుకోవడం జరిగింది. నేటి నుంచి కమిటీ పూర్తి బాధ్యతలు స్వీకరించడం జరిగింది. గౌరవ సలహాదారులు సల్వోజు దేవేంద్ర చారి,అబ్బనపురి సోమలింగాచారి, కాసోజుశ్రీనివాస చారి,పప్పోజు వెంకటాచారి,గౌరవంగా కమిటీ సభ్యులు నియమించుకోవడం జరిగింది.

# తొర్రూర్ లో గ్రానైట్ లారీ భీభత్సం





**-పట్టణ కేంద్రంలో వరుస ప్రమాదాలు**

**-పరిమితికి మించి గ్రానైట్ బండరాయి తరలింపు**

**-క్యూ వై 80 వి అనే 80 టన్నుల సామార్థ్యం గల క్రేన్ తో బండరాయి ను తోలగింపు**

**-పోలిసుల అమరవీరుల దినోత్సవం రోజున శ్రమిస్తున్న పోలిసులు**

**-అభినందిస్తున్నపట్టణ ప్రజలు**

**-ప్రమాదానికి ముఖ్య కారణం అధికారుల నిర్లక్ష్యం..?**

తొలి సమయం తొర్రూరు అక్టోబర్ 21గ్రానైట్ లారీలు జాతీయ రహదారుల పై భీభత్సం సృష్టిస్తున్నాయి.తోర్రూర్ పట్టణ కేంద్రంలోవరుస రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి..ఈ నేపథ్యంలో గ్రానైట్ లారీపరిమితికి మించి గ్రానైట్ బండరాయి ని తరలిస్తున్న క్రమంలో పట్టణ కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోమంగళవారం తెల్లవారుజామున డివైడర్ ను డికోట్టడంతో నాలుగు మీటర్ల మేర పూర్తిగా ధ్వంసం అయింది.ఈ ప్రమాదం లో గ్రానైట్ లారీ నుజ్జు నుజ్జు కావడంతో విషయం తెలుసుకున్న పోలిసులు లారీని రోడ్డు పై నుంచి తోలగించి కోంత మేర ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.గ్రానైట్ రాయిలు మూడు జాతీయ రహదారిపై పడటంతో వాహనం రాకపోకలకు ఇబ్బంది నెలకొంది.ఈతరుణంలో జూమిలియన్ కంపెనీ కి చెందిన క్యూ వై 80 వి అనే 80 టన్నుల సామార్థ్యం గల క్రేన్ తో బండరాయి ను తోలగించే ప్రయత్నం చేస్తున్నారు.దీపావళి పండుగ వేళ ప్రమాదం జరగడంతో పోలిసులు ట్రాఫిక్ ను క్లియర్ చేయడం కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు.పోలిసుల అమరవీరుల దినోత్సవం రోజున పోలిసులు కష్టపడుతున్న తీరును చూసి పలువురు అభినందిస్తున్నారు.ఈ యొక్క ప్రమాదానికి డ్రైవర్ నిద్రమత్తు కారణంగా తేలుస్తోంది.ప్రజల ప్రాణాలను సైతం లెక్క చేయకుండా జాతీయ రహదారిపై పరిమితికి మించి గ్రానైట్ బండరాయి ని తరలిస్తున్న సంబందిత అధికారులు పట్టించుకోకపోవడం గమనర్హం..ఈ ప్రమాదానికి అధికారుల నిర్లక్ష్యమే కారణమైనట్లు తేలుస్తోంది.పట్టణానికి డివిజన్ కేంద్ర కావడంతో వేయిల సంఖ్యలో అవసరాలకనుగుణంగా నిత్యం వస్తుంటారు.పగటి వేళ ఇలాంటి సంఘటన చోటు చేసుకుంటే ప్రాణ నష్టంతో పాటు ఆస్తినష్టం జరిగేదని పలువురు భావిస్తున్నారు.ఈ ప్రమాదం ఏలాంటి ప్రాణ నష్ట జరగకపోవడం పట్టణ ప్రజలు ఊపిరి నిర్మించుకున్నారు.

## ఉత్త శరీరం తో మాట్లాడకు,అబద్దాలకు అడ్డానల్లాని నవీన్ రావు"

# నోరు అదుపులో పెట్టుకో...

**-స్థానిక సంస్థల ఎన్నికల్లో 32శాతం ఉన్న బీసీ రిజర్వేషన్ను 18 శాతానికి తగ్గించిందే మీ వెలమదొరలు**

**- 5శాతం లేని మీ అగ్రకులాలు కేంద్ర 10శాతం ఇడబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ అమలుకు చట్టం చేస్తే తెలంగాణలో అమలు చేసింది మీ వెలమ దొరలు కాదా!**

**-నీకున్న జ్ఞానం, రాజకీయపరిజ్ఞానం, బీసీ నేతలకు తెలువనిది కాదు.**

**-టక్కు టమారా గారడి మాటలు, సంకుచిత, మనస్తత్వం మార్చుకో లేకుంటే కబర్ధార్**

**- పేదల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గిరగని బిక్షపతి**




తొలి సమయం డెస్క్ హైదరబాద్ అక్టోబర్ 21: మునిగలవీడు గ్రామ మాజీ సర్పంచ్ నల్లాని నవీన్ రావు బీసీలను తక్కువ చేస్తూ బీసీ ఉద్యమాన్ని చులకన చేస్తూ పరోక్ష పద్దతిలో మాట్లాడిన మాటలు బీసీ ఉద్యమంపై దాడి చేసినట్లుగా భావిస్తున్నామని,మరొక సారి మైకు దొరికింది కదా అనుకోని మూరంగా మాట్లాడితే బాగుండదు బుద్ది చెబుతాం, అని హచ్చరిక చేస్తూ పేదల రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిరగాని బిక్షపతి నిప్పులు చెరిగారు, బీసీ బందు రోజున బీసీలను తన భుజానవేసుకొని,బీసీ రిజర్వేషన్ 42 శాతం ను సపోర్ట్ చేసినట్లు అతను మాట్లాడిన మాటలు సత్యదూరం అన్నారు, అతనికి రాజకీయ పరిజ్ఞానం కన్నా, అగ్రకుల అహంకారం, సంపాదన, స్వార్ధప్రయోజనాలు, టక్కు టమారా మాటల గారాడే ఎక్కువ అన్నారు. నెల్లికుదురు మండలం లో బీసీల చైతన్యాన్ని, వెక్కిరించినట్లు,మాట్లాడిన మాటలు వెనక్కు తీసుకోవాలని అన్నారు ఈ సందర్బంగా టిఆర్ఎస్ వెలమ దొరల గత 10ఏళ్ల పరిపాలన గురించి, బీసీల పట్ల వాళ్ల కు ఉన్న చిత్తశుద్ధి గురించి బట్టబయలు చేసారు, ఒక్కరో ఇద్దరిని బీసీ బానిసలను వెంటేసుకుని తిరిగినంత మాత్రాన మీరు బీసీ పక్షపాతులు అంటే బీసీ సమాజం మిమ్ములను నమ్మదు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 32 శాతం ఉన్నప్పుడు 18 శాతానికి కుచించిందే వెలమ దొరల ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. పదేళ్ల పాలల్లో ఒక్క బీసీ మహిళకు కూడా ఎమ్మెల్యే టికెట్ ఇవ్వని మీ కేసీఆర్ బీసీ ద్రోహి అన్నారు. దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని నమ్మబలికి తానే ముఖ్యమంత్రిగా కొనసాగి, కుటుంబ పాలన కొనసాగించి, మొత్తం కుటుంబం వేలకోట్లు కూడసుకున్నారని ఆరోపణ చేశారు.ఈ వ్యవహారం బీసీ సమాజానికి తెలువనిది కాదు అని అన్నారు. రాజకీయ చైతన్యం ఉన్న మాజీ మంత్రి ఈటెల రాజేందర్ ను టిఆర్ఎస్ నుంచి బహిష్కరించడం వెనుక బీసీల పట్ల ఉన్న మీ కపట ప్రేమ తెలంగాణా బీసీ సమాజానికి తెలవదు అనుకొని వెర్రిగా, మొరటుగా, మూర?ంగా, అజ్ఞానంతో మాట్లాడుతున్న నల్లాని నవీన్ రావు ఉపరితలం ముచ్చట్లు మానుకోవాలి అన్నారు, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో వెలమ దొరలది చిలుక పలుకుల మాటల దుకాణం మాత్రమే అన్నారు త్యాగాలు చావులు ఆత్మ భలిదానాలు మొత్తం బహుజనులయే అనే చారిత్రక సత్యం ప్రపంచానికి తెలుసు అన్నారు, తెలంగాణ రాష్ట్ర సాధన జరిగాక పదేళ్ల వెలమ దొరల పరిపాలనలో తెలంగాణ సంక్షేమము, నీళ్ల నిధుల కన్నా వ్యూహాత్మక,దోపిడీకి తెర తీసి తెలంగాణ సంపదనంతా లక్షలాది కోట్లు వెనకేసుకొని, నీచ నికృష్ట, హీన చరిత్రతో పాపాలను మూట కట్టుకున్న పాపం మీ వెలమ దొరలది అన్నారు.అసలు ఊరుకొక్కడు ఉండే వెలమలకు తెలంగాణం సాధనాంశాన్ని రాజకియవ్యాపారంగా మార్చుకున్న వాస్తవం ప్రపంచ చరిత్ర లో చిరస్థాయి గా మిగలిందని ఎద్దేవా చేసారు

# యువత నేతాజీ బాటలో నడవాలి

**శంతన్ రామరాజు,జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి.....**




తొలి సమయం, మహబూబాబాద్ అక్టోబర్ 21:82వ రాష్ట్రీయ ఆజాద్ హింద్ ఫౌజ్ దివస్ వేడుకలను మంగళవారం నేతాజీ సేవా సమితి అధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శి, వివేక్ ఆధ్వర్యంలో మానుకోటలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి శ్రీ శంతన్ రామరాజు హాజరై ఆజాద్ హింద్ ఫౌజ్ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ %-%"1943 అక్టోబర్ 21న నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారు దేశానికి స్వాతంత్ర్యం ప్రకటించి ఆజాద్ హింద్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి సింగపూర్‌లో జెండా ఆవిష్కరణ చేశారు. ఆయన ఏర్పాటు చేసిన ప్రభుత్వాన్ని జర్మనీ, జపాన్ సహా దాదాపు పది దేశాలు అధికారికంగా గుర్తించాయి. ఇది భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో గర్వించదగిన ఘట్టం.నేతాజీ గారు బ్రిటిష్ వారిని ఎదుర్కొని స్వాతంత్ర్యం సాధించాలంటే యుద్ధమే మార్గమని నమ్మిన వ్యక్తి. ఆయన రెండో ప్రపంచ యుద్ధ సమయంలో జర్మనీ, జపాన్ వంటి దేశాలతో మైత్రి కుదుర్చుకొని భారత స్వాతంత్ర్యానికి నిస్వార్థంగా కృషి చేశారు.దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది. అయితే, నేటి యువతలో కొంతమంది మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారు. నేతాజీ గారు కన్న కలలను నిజం చేయాలంటే యువత ఆయన త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధి కోసం కృషి చేయాలి" అని ఆయన పిలుపునిచ్చారు.నేతాజీ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ "నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆజాద్ హింద్ ప్రభుత్వపు మొట్టమొదటి ప్రధాని మరియు రక్షణ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ రోజు ఆ చారిత్రాత్మక ఘట్టానికి 82 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నాము" అని తెలిపారు.నేతాజీ గారికి భారతరత్న పురస్కారం ప్రకటించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి ఉపాధ్యక్షులు కాశెట్టి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి కుదురుపాక వివేక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బోనగిరి లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కన్వీనర్ సామ శ్రీనివాస్, చిట్టి మల్ల రఘు, ఆకారపు విశ్వనాథం, సుందర్ రెడ్డి, అరుణ్ కుమార్, వెంకటస్వామి, నరేష్, వెంకన్న, మాస్టర్ ప్రజ్వల్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరుప్పుల రైతు వేదికలో ఉద్రిక్తత

**ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి**

**పెద్ది కృష్ణమూర్తి వాగ్వాదం**

**రైతులకు అన్యాయం జరిగితే**

**ఊరుకోను -పెద్ది కృష్ణమూర్తి**

**ముందు మైక్ గుంజుకోండి...**

**ఎమ్మెల్యే ఆగ్రహం**





తొలి సమయం దేవరుప్పుల అక్టోబర్ 21 రైతులకు సబ్సిడీ విత్తనాల పంపిణీ కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, కాంగ్రెస్ నేత, పీఎసీఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. రైతు వేదిక వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో మాట్లాడిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్, రైతులకు అన్యాయం జరిగితే మా పార్టీ ఎమ్మెల్యే అయినా ఊరుకోము. రైతులకు ఏ చిన్న ఇబ్బంది తలెత్తినా కఠినంగా స్పందిస్తాం అని వ్యాఖ్యానించారు.ఈ వ్యాఖ్యలు వినగానే ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి ఆగ్రహంతో ముందు అతని మైక్ గుంజుకోండి అని ఆదేశించడంతో వేదిక వద్ద వాతావరణం వేడెక్కింది. ఇద్దరి అనుచరులు కూడా ఒకరిపై ఒకరు నినాదాలు చేస్తూ వాగ్వాదానికి దిగారు. కొద్ది సేపు కార్యక్రమం అల్లకల్లోలంగా సాగింది. చివరికి అధికారులు, పార్టీ నాయకులు మధ్యలో జోక్యం చేసుకోవడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. ఈ ఘటన స్థానిక రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది.

## విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కార్పెంటర్ అసోసియేషన్ నూతన మండల కమిటీ ఎన్నిక



తొలి సమయం తొర్రూర్ అక్టోబర్ 21విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కార్పెంటర్ అసోసియేషన్ నూతన మండల కమిటీ కార్పెంటర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు తంగళ్ళపెల్లి పూర్ణాచారి,గౌరవ అధ్యక్షులు అలుగోజు చంద్రశేఖరా చారి ఆధ్వర్యంలో కమిటీని మంగళవారం ఎన్నిక జరిగింది.నూతన అధ్యక్షులుగా అబ్బనపురి పూర్ణాచారి,కార్యదర్శిగా కల్లూరి సతీష్,కోశాధికారిగా రాపాక సోమేశ్వర్ చారి,ఉపాధ్యక్షులుగా కట్టోజు విక్రమాచారి,మునిగంటి వినయ్ కుమార్,సహాయ కార్యదర్శిగా కందుకూరి భాస్కరాచారి,మల్లోజు వరప్రసాద్, ప్రచార కార్యదర్శిగా మునిగంటి నాగరాజు ఎన్నుకోవడం జరిగింది. నేటి నుంచి కమిటీ పూర్తి బాధ్యతలు స్వీకరించడం జరిగింది. గౌరవ సలహాదారులు సల్వోజు దేవేంద్ర చారి,అబ్బనపురి సోమలింగాచారి, కాసోజుశ్రీనివాస చారి,పప్పోజు వెంకటాచారి,గౌరవంగా కమిటీ సభ్యులు నియమించుకోవడం జరిగింది.

### పేదలకు వికలాంగులకు. నిత్యవసారా వస్తువులు దోమతెరలు రగ్గులు పంపిణీ కాంగ్రెస్ మహిళా నాయకురాలు భూక్య సునీత.



తొలి సమయం, ఖమ్మంఅక్టోబర్, 21. ఖమ్మంలో పలుచోట్ల స్వచ్ఛభారత్. పరిసరాల పరిశుభ్రత.. కార్యక్రమాన్ని చేపట్టి తనతోపాటు కొంతమంది మహిళలతో కలిసి వీధులను శుభ్రం చేసి. గ్రామాల్లో పట్టణాలలో వారంలో ఒకసారి ప్రతి ఒక్కరు స్వచ్ఛభారతంలో పాల్గొవాలని. తదుపరి నిరుపేద వికలాంగుల వృద్ధులు. కుటుంబాలకు నిత్యవసర వస్తువులు దోమతెరలు రద్దులు పంపిణీ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో భూక్య సునీత మాట్లాడుతూ. నేనే కాకుండా ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాలు సహృదయంతో.. చేయాలని. నాకు స్ఫూర్తినిచ్చిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ రాజ్యసభ సభ్యురాలు. రేణుక చౌదరి . ఖమ్మం జిల్లా మంత్రులు డిప్యూటీ సీఎం ఆశీస్సులతో ముందు ముందు ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేయాలని ప్రజలను ఉద్దేశించి ఆమె మీడియాతో చెప్పారు.

# జోడేఘాట్ వీరుని ముఖ్య అనుచరుడు రౌట కొండల్



**గుమ్మడి లక్ష్మీనారాయణ,**
**ఆదివాసీ రచయితల వేదిక వ్యవస్థాపకులు,**
**సెల్ : 9182296576**





ఏదైనా ఉద్యమం నడిపించాలంటే ఆ నాయకుడికి కావాల్సిన ముడి సరుకు అనుచరగణం. నాయకుడి సామర్థ్యాన్ని గుర్తించి అతనికి అసలైన బలాన్ని, మానసిక స్థైర్యాన్ని అందించి ఉద్యమాన్ని ముందుకు నడిపించేలా ఉత్సాహపరచడంలో అనుచరుల పాత్ర కీలకం. ఉమ్మడి ఆదిలాబాద్ అడవుల్లో 1936 -1940 మధ్య జరిగిన జోడేఘాట్ సాయుధ పోరులో కీలక నాయకుడిగా ఎదిగిన గోండుల ఉద్యమ కెరటం కుమ్రం భీమ్ పోరాటపటిమను మొదట గుర్తించిన అనుచరులలో కుమ్రం కొండల్ అతిముఖ్యమైనవాడు. ఆయన జోడేఘాట్ తిరుగు బాటులో మొదటి నుండి చివరి వరకు కుమ్రం భీముకు వెన్నుదన్నుగా ఉన్న ప్రధాన వ్యక్తిగా నిలుస్తాడు.

**స్థానికంగా రౌట కొండల్ / ఎడ్ల కొండల్ గా పేరు :**

స్థానికంగా రౌట కొండల్ గా పేరున్న ఆయన అసలు పేరు కుమ్రం కొండల్ లేదా కుట్ర కొండు. కొలాం తెగకు చెందినవాడు. పచ్చిక బయళ్లలో ఎడ్లను మేపడం వల్ల అతన్ని ఎడ్ల కొండల్ అని కూడా పిలుస్తారు. నేటి కుమ్రంభీమ్ ఆసిఫాబాద్లోని రౌట సంకేపల్లి గ్రామంలో పుట్టిన రౌట కొండల్ కుమురంభీం చిన్ననాటి స్నేహితుడు. కుమ్రం భీమ్ తండ్రి చిన్ను ఆ గ్రామాన్ని స్థాపించాడు. చిన్నప్పటి నుంచి కలసిమెలసి ఉండే ప్రాణ స్నేహితులు వీరు. తమ మేనమామలు పాడిన గోండ్ రాజుల వీరోచిత గాథలను వింటూ ప్రేరణపొందేవారు. ఒకప్పుడు స్వతంత్ర రాజులుగా ఉన్న గోండులు ఇప్పుడు కటిక పేదరికంలో ఉండటమేమిటి అని యువకుల మనసులకు అర్థం కాలేదు. ఓ సందర్భంలో... మీ కళ్ల ముందు జరుగుతున్న దారుణాలను ఇప్పుడు విశ్లేషించిచూసే మీకే అర్థమవుతుంది" అని పెద్దలు గోండీ భాషలో చెప్పినారు. ఇది అక్కడి యువజనులకు స్ఫూర్తినిచ్చింది.

హైదరాబాద్ సంస్థానానికి చెందిన నిజాం నవాబులు దక్షిణం నుండి మరియు మరాఠాలు ఉత్తరం నుండి బ్రిటిష్ వారు 19వ శతాబ్దం వరకు పాలించి గోండు భూభాగాల్లోకి విస్తరించారు. ఆయా పాలకులు, అటవీ శాఖ అధికారులు, భూస్వాములు, వడ్డీ వ్యాపారులు, వ్యాపారవేత్తల ఆదాయం గోండు ప్రాంతాలకు విస్తరించింది. గోండులతో పాటు కోలాములు, పర్ధాన్లు, తోటీలు, నాయకపోడులు మొదలైన వారిని అనేక విధాలుగా తమ అధికార దాహంతో దోచుకున్నారు. వారు తమ కళ్ల ముందే ఇళ్లలోకి ప్రవేశించి కన్పించిన కోళ్లు, మేకలు మరియు అడవుల నుండి సేకరించిన తునికి పండ్లు కూడా తీసుకునేవారు. ఆదివాసీలు అడవుల నుంచి ఏది తెచ్చినా, సాగు చేసినా, పశువులకు మేత వేసినా, అధికారులు, భూస్వామ్య దొరలు, వడ్డీ వ్యాపారులు 'అటవీ చట్టాలు', సుంకముల పేరుతో అనేక నిర్బంధ పన్నులు విధించి వసూలు చేసేవారు. నిరక్షరాస్యులైన వీరికి అర్థం కాలేదు.

**నవాబుల ఆరాచకాలే ఉద్యమ పట్టు :**

నిజాం అధికారుల దౌర్జన్యాలను తట్టుకోలేక గోండులు, స్వజాతి తెగల వారు వలసబాట పట్టారు. ఆ పరిస్థితిని ఎలాగైనా ఎదుర్కోవాలని భీమ్, కొండల్ భావించేవారు. పోలీసు బలగాలు, అధికారులకు మద్దతుగా, వారి చేతుల్లో తుపాకులు ఉన్నాయి. కాబట్టి భీమ్ సైన్యం పోలీసులను వారి తుపాకులను ఎదుర్కోవటానికి మార్గాలను ఆలోచించింది. పలు పరిశోధనలు చేస్తూ స్థానిక మూలికలు మరియు ఖనిజాలను కనుగొన్నారు. వాటి ఉపయోగాల గురించి కులపెద్దలను, వైద్యంలో పరిజ్ఞానం ఉన్నవారిని సంప్రదించారు. చిట్టచివరికి పిప్పల్ చెట్టు కొమ్మలపై పెరిగే పరాన్నజీవి మొక్కలను తమ దగ్గరే ఉంచుకుంటే శత్రువులు తమ వద్దకు చేరి హాని చేయరని తెలిసింది. ఇంకా, శత్రువు వారు ఆజ్ఞాపించినట్లు చేస్తారు. అదేవిధంగా, చింతపండులోని పరాన్నజీవి మొక్కలను తమ దగ్గర ఉంచుకుంటే శత్రువులు తుపాకీతో కొట్టినా లేదా కాల్చినా వారికి హాని జరగదు. అలా వారు కొన్ని మ్యాజిక్ ట్రిక్స్ నేర్చుకున్నారు. ఇంకో మాటలో చెప్పాలంటే... తమ ప్రాణాలను కాపాడుకోవడానికి పోలీసులను ఎదుర్కొనే ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించారు. భీమ్, అతని అనుచరులు కూడా బర్మర్ తుపాకులు మరియు వాటి మందుగుండు సామగ్రి తయారీని నేర్చుకున్నారు. ఈ ప్రయత్నాలతో, కొండల్ మంత్రవిద్య శక్తులకు మరియు భీమ్ భౌతిక పరాక్రమానికి మారుపేరైనారు. వారి శక్తియుక్తులు మరియు విశ్వాసాలపై నమ్మకంతో 12 కుగ్రామాల నుండి వందలాదిగా యువకులు తమ ప్రైవేట్ దళంలోకి లాగబడ్డారు. తద్వారా భూస్వాములు, జంగ్లాతు అధికారులు, పోలీసు బలగాలను ఎదిరించారు. తమ పూర్వపు సంప్రదాయ జీవన విధానాలకు పదును పెట్టాలని ఆలోచించారు.

**నిజాం అధికారగణంపై తిరుగుబాటు:**

ఈలోగా నిజాం అధికారుల అకృత్యాలు పెచ్చుమీరుతున్నాయి. భీమ్ మరియు మరికొందరు వాటిని భరించలేక సమీపంలోని సుర్గాపూర్ గ్రామానికి వలస వచ్చారు. గిరిజనుల పంటలు కోతకు సిద్ధమైన తర్వాత సిద్దిక్ అనే భూస్వామి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులు వాటిని దోచుకున్నారు. కుమ్రం భీమ్ వాటిని ఎదుర్కొన్నాడు. తదనంతర పోరాటంలో భీమ్ ఒక దారితప్పిన దుంగతో సిద్దిక్ తలపై కొట్టాడు. సిద్దిక్ కింద పడిపోయాడు. సిద్దిక్ చనిపోతే తీవ్ర పరిణామాలు ఏర్పడవచ్చని భీమ్ పారిపోయాడు. మహారాష్ట్ర మీదుగా అస్సాంకు పోయిన భీమ్ తేయాకు తోటలలో పనిచేశాడు. 1930 36 లలో బ్రిటీష్ దురాగతాలు తమ ప్రాంతాలలో ఎలా జరుగుతున్నాయో తెలుసుకుని బాబేఝరి - జోడేఘాట్ ప్రాంతానికి తిరిగి వచ్చాడు. భీమ్ తండ్రి సోదరులు మరియు కొండల్ ఆదివాసీలతో కలిసి బాబేఝరి నుండి జోడేఘాట్ వరకు గుట్టల వెంబడి పన్నెండు కుగ్రామాలను స్థాపించారు. ప్రభుత్వ అధికారులు దాడికి వచ్చినప్పుడు, గోండు వీరులు తమ దుస్తులను బాబేఝరి-జోడేఘాట్ లోయ ఒడ్డున చెట్ల మధ్య వేలాడదీసి, అధికారులను అటువైపు ఆకర్షించి, వెనుక నుండి గెరిల్లా యుద్ధంలో గాయపరిచారు. తిరుగుబాటు చేసిన గోండులను, ఇతర గిరిజన వీరులను పట్టుకునే మార్గాలు తెలియకుండానే నిజాం ప్రభుత్వ దళాలు భీమ్-కొండల్ మరియు వారి బదనిక తంత్రం యొక్క ఆచూకీ తెలిసిన గోండును కనుగొన్నాయి. భీమ్ మరియు కొండల్ వారి అనుచరులతో కలిసి జోడేఘాట్లో 'అవ్వల్ పెన్' (తల్లి దేవత) ని ఆరాధిస్తున్నారని మరియు వారి యుద్ధ సాంకేతికతను స్త్రీ ఋతు రక్తంతో తడిసిన గుడ్డ ముక్కతో పరిష్కరించవచ్చని గోండ్ ఇన్ఫార్మర్ వారికి చెప్పాడు. అప్పుడు నిజాం ప్రభుత్వ దళాలు భీమ్ - కొండల్ మరియు వారి అనుచరులను అక్కడికక్కడే పట్టుకుని వారిపై బాంబులు విసిరారు. కొండల్ పేలుడు నుండి తప్పించుకున్నప్పుడు భీమ్ మరియు అతని అనుచరులలో 13 మంది 1940 సెప్టెంబరు 10వ తేదీన బలిదానం చేయబడ్డారు.

**ఉద్యమ ద్రోహి వల్ల నష్టం:**

నిజాం ప్రభుత్వం గిరిజన స్థితిగతులను అధ్యయనం చేసేందుకు సుప్రసిద్ధ ఆంత్రోపాలజిస్ట్ ప్రొఫెసర్ హైమండార్ఫ్ ను ఇప్పటికే ఆహ్వానించింది. గిరిజనులకు విద్య, వైద్యం, తదితర వసతులపై డార్ఫ్ నివేదికలు సిద్ధం చేశారు. భీమ్ వీరోచిత మరణానికి లొంగిపోయిన స్వజాతి గోండు కుర్దుపటేల్ కారణం కాకపోతే, ఆదివాసీలకు జల్-జంగిల్-జమీన్ పై ఆకాలంలోనే హక్కులు వచ్చేవి. అయితే వారి పోరాటం తెలంగాణ రైతాంగ పోరాటానికి, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఉద్యమానికి స్ఫూర్తినిచ్చింది. వారి నినాదం 'మావ నాటే మావ రాజ్' (మా గూడెంలో మా రాజ్యం) ఆలస్యంగానైనా నిజమైంది. ఇప్పుడు కుమ్రం భీమ్ మరియు అతని ముఖ్య సహచరుడు రౌట కొండల్కు నివాళులర్పించడం మన కర్తవ్యం. రౌట కొండల్ బంధువులు, గ్రామస్తులు పాత రౌటల్లో తమ చిన్నతనంలో స్నేహితులు ఆడుకునే ప్రదేశంలో భీమ్ - కొండల్ లకు సాంప్రదాయ చెక్క స్తంభాలను ఏర్పాటు చేశారు. జోడేఘాట్లో కుమ్రం భీమ్ వర్ధంతి జరిగినప్పుడు ఆశ్వీయుజ పౌర్ణమితో పాటు ప్రతి కార్తీక పౌర్ణమికి కొండల్ తోటి స్నేహితులకు నివాళు లర్పిస్తున్నారు. రౌట సంకేపల్లిలో కూడా ప్రభుత్వం రౌట కొండల్ వర్ధంతిని నిర్వహించాలని ఆదివాసీలు కోరుతున్నారు.

**(అక్టోబర్ 22: రౌట కొండల్ జయంతి)**

# బయ్యారం మండలంలో ఎమ్మెల్యే శ్రీ కోరం కనకయ్య విస్తృత పర్యటన.

### నామాలపాడు గ్రామపంచాయితి ధర్మాపురం గ్రామంలో రైతుల సౌకర్యార్థం నూతన 33/11 కెవి విధ్యుత్ లైన్ పనులకు ఎమ్మెల్యే శ్రీకారం.

తొలి సమయం, బయ్యారంఅక్టోబర్, 21. బయ్యారం మండలం పర్యేటనలో భాగంగా నామాలపాడు,కొత్తపేట గంధంపల్లి,జగ్గుతండా,బయ్యారం,బాలాజీ పేట,వెంకట్రాంపురం గ్రామాలలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిధారుల ఇళ్ళుకు వెళ్ళి నిర్మాణం,బిల్లుల వివరాలు అడిగి తెలుసుకొని,త్వరితగతిన పూర్తి చేయాలని లబ్ధిధారులకు సూచించి,ఎస్సి సబ్ ప్లాన్ ప్రధకం క్రింద జగ్గుతండా,బయ్యారం,వెంకట్రాంపురం గ్రామాలలో సైడ్ డ్రైనెజ్ పనులకు శంకుస్థాపన చేసి,నామాలపాడు గ్రామపంచాయితి పరిధిలోని రైతుల సౌకర్యార్థం 33/11కెవి 32లక్షల వ్యయంతో నూతన విద్యుత్ లైన్ పనులను ప్రారంభించి,బాలాజీ పేట,కొత్తపేట గ్రామాలలో ఎం.జీ. ఎన్.ఆర్.ఇజి.ఎస్ పధకం క్రింద మంజూరు అయిన నూతన అంగన్వాడీ భవను,గ్రామ పంచాయితి భవనానికి శంకుస్థాపన చేసిన

ఇల్లందు నియోజకవర్గం శాసన సభ్యులు శ్రీ కోరం కనకయ్య. వారి వెంట ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు. బయ్యారం సొసైటి చైర్మెన్ మూల మధుకర్ రెడ్డి,పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ నాయక్,సొసైటి డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మీ,జిల్లా ఎస్టి సెల్ ఉపాధ్యక్షులు బానోత్ రాము నాయక్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు నరేందర్,నాయకులు చాపల శ్రీను,బత్తిని రాంమూర్తి,వెంకటపతి,నాగరాజు,మాజీ సర్పంచ్ బాలాజీ పేట లకావత్ వెంకన్న,బాలాజీ పేట గ్రామ అధ్యక్షుడు కోడి వీరన్న,మాజీ సర్పంచ్ వెంకట్రాంపురం రామారావు,జక్కుల దేవేశ్వరావు,వల్లాల వెంకన్న,బరిగెల ఉపేందర్,నందగిరి భద్రయ్య,నర్సయ్య,పగడాల శ్రీను,మండా నాగరాజు,రాందాస్,ధనసరి భద్రం,జంపన్న,పలు శాఖల అధికారులు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు





## గత 40రోజులుగా నిరవదిక సమ్మె చేస్తున్న ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ డైలివేజ్ ఔట్ సోర్సింగ్ పై పోలీసుల నిర్బంధాన్ని ప్రజా స్వామివాదులు ఖండించండి

తొలి సమయం, ఇల్లందుఅక్టోబర్, 21.గత 40రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ ల సాధన కోసం నిరవదిక సమ్మె చేస్తున్న ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ డైలివేజ్ ఔట్ సోర్సింగ్ వర్కర్ల పట్ల రాష్ట్ర నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని కార్మికులతో వెట్టి చాకిరీ చేయిస్తూ వారి కి గతం లో ఇచ్చిన వేతనల లో సగం కన్నా ఎక్కువ తగ్గించడాన్ని నిరసిస్తూ సమ్మె చేస్తున్న ఆదివాసీ గిరిజను ల పట్ల పోలీసులు పగలు రాత్రి చూడకుండా మహిళని ముందస్తు అరెస్టులు చేస్తూన్నారని నిన్ను దీపావళి పండుగ పూట హాస్టల్ కార్మికులను ఉదయం కొంతమందిని, రాత్రి కొంతమంది ని అరెస్టు చేసినారు. పండుగ పూట ఇంట్లో పిల్లా పాప లతో 6నెలలుగా జీతాలు రాని కారణంగా





కలో గంజో వెంగిలి పడి పిల్లలతో గడిపే అవకాశం లేకుండా ఉదయం, రాత్రీ పోలీసులు ఉదయం, రాత్రీ పోలీసులు స్టేషన్ పిలిపించ రౌడీ షీటర్ ల లాగ సంతకులు పెట్టించుకొని పంపు తున్నారు. ఈ చర్యలు తీవ్ర అభ్యంతరకరం అని. సిఐటీయు నాయకులు అబ్దుల్ నబీ తాళ్లూరి కృష్ణ లు అన్నారు. సమాజం లో అశాంతిని సృష్టిస్తున్న రౌడీ షీటర్, డెకాయిట్,రేపిస్టులను,దొంగలను సమాజం లో గాలికి వదిలి,40,రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ సాధన కోసం నిరవదిక సమ్మె చేస్తున్న ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ డైలివేజ్ ఔట్ సోర్సింగ్ వర్కర్ లను ముందస్తు చర్యల పేరు తో ఉదయం రాత్రీ పోలీసులు స్టేషన్ కు తీసుకొచ్చి ఇబ్బందు పెట్టడం సరికాదని ఇది అమానవీయ చర్య అని వాపోయారు. ఈ అరెస్టులలో నాగేశ్వరరావు, స్వామి,రామకల, లక్ష్మణ్ లక్ష్మీనారాయణ, నగేష్, ప్రసాద్,వినయ్ తదితరులు ఉన్నారు. 40 రోజు సమ్మె కార్యక్రమం రామకల, రామకలాండ,పద్మ, లక్ష్మీ,లక్ష్మణ్, ప్రసాద్, హాస్టల్ కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం...

**అన్ని క్రీడా విభాగాల అధ్యక్ష, కార్యదర్శుల ఏకాభిప్రాయం తో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా డాక్టర్ జి యుగంధర్ రెడ్డి, ఈసీ సభ్యులుగా వై. వెంకటరెడ్డిలు ఎంపిక ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా శంకరయ్య**






తొలి సమయం డెస్క్ హైదరాబాద్ /అక్టోబర్ 21:ఈ నెల 19వ( ఆదివారం) తారీకున వివిధ క్రీడా విభాగాల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఏకగ్రీవ అభిప్రాయంతో ఉమ్మడి ఖమ్మ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా డాక్టర్ జి యుగంధర్ రెడ్డి,ఈసీ సభ్యులుగా రెడ్డిలను ఎంపిక చేసినట్లు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా శంకరయ్య ఓ్రెస్ నోట్ ద్వారా తెలియజేశారు.. కొత్తగూడెం పద్మశాలి భవన్ లోఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ జనరల్ బాడీ జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు పుట్టశంకరయ్య తెలిపిన వివరాల ప్రకారం..

జనరల్ బాడీ సమావేశంలో క్రీడలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకున్నామని అన్నారు,ఈ సమావేశంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.కిష్టపర్ బాబు ఉపాధ్యక్షులు ఎన్ ఉప్పల్ రెడ్డి, మరియు శ్రీ ప్రేమ్ కుమార్ జాయింట్ సెక్రెటరీ శివ గణేష్ లు పాల్గొన్నారు అన్నారు. వీరితో పాటుగా,ఉమ్మడి ఖమ్మం జిల్లా క్రీడా అసోసియేషన్ లకు చెందిన, జిల్లా ఆర్చరీ అసోసియేషన్ కబడ్డీ ,హాకీ స్విమ్మింగ్, వెయిట్ లిఫ్టింగ్ వాలీబాల్ , సైక్లింగ్ తై క్వాండో, టెన్నిస్, కరాటే, జూడో, టెన్నిస్, అసోసియేషన్ల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.అన్నారు ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఆర్గనైజేషన్ లో ఉన్న స్టేట్ అఫ్లియేషన్స్ ను, క్రీడా అభివృద్ధికి సంబంధించిన క్రీడాకారుల జాబితాను క్రీడలకు సంబంధించిన అభివృద్ధిని సంబంధిత డాక్యుమెంట్లను ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్కు సమర్పించినట్లయితే ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కు సంబంధించిన గుర్తింపు పత్రాన్ని ఇవ్వడం జరుగుతుందని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు పుట్ట శంకరయ్య అన్నారు

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం.







తొలి సమయం నర్సింహులపేట అక్టోబర్ 21 : నర్సింహులపేట మండల కేంద్రంలో పోలీస్ అమరవీరుల దినోత్సవం జరుపుకున్నాం ,మండల కేంద్రం సెంటర్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ,ప్రజా సంఘాలు ,మరియు వివిధ పార్టీల నాయకులు, పోలీస్ వారు కొవ్వొత్తుల ర్యాలి నిర్వహించారు. వివిధ ప్రజా సంఘాల నాయకులు పోలీసులు త్యాగాల గురించి వివిరించారు,. స్థానిక %ూ×% సర్ మాట్లాడుతూ ప్రజల నిండా నిద్ర పోతున్నారు అంటే పోలీసుల త్యాగాలు వల్లే నిద్ర పోతున్నారు, వారి యొక్క బాధ్యతలు బాగా నిర్వహిస్తున్నారు,అని వారు వారి యొక్క ప్రాణాలను దేశానికీ అంకితం చేస్తున్నారు.. వారు ఎల్లప్పుడూ ప్రజల క్షేమం కోసం ఎల్లా వేలల పనిచేస్తున్నారు.. మీరు కుడా ప్రజలు పోలీస్ వారికి సహాయ సహకారాలు అందించాలి, తప్పు చేసిన వారికి ,మరియు మీ యొక్క బాధ్యత తో వారికి శిక్ష పడే విదంగా ,మీ యొక్క బాధ్యత నిర్వర్తించాలి,అన్నారు, ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు జినుకల రమేష్, మరియు కేవీపీస్ అధ్యక్షులు మందుల యాకుబ్, నర్సింహులపేట పోలీసు కానిస్టేబుల్ వారు ,ఎం ఆర్ పి స్ జిల్లా సెక్రటరీ. కొమిరె ఉపేందర్ మాదిగ, మండల అధ్యక్షులు దూరు శ్రీపాల్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు అలువల శ్రీనివాస్,మాల మహానాడు నాయకులు గుండా ల బిక్షం, అంబేద్కర్ సంఘము నాయకులు ఎర్ర వెంకరామ్ నర్సయ్య గారు, గౌడ సంఘము నాయకులు దోనికేన రామన్న గారు, మాజీ పిటి సత్తి రెడ్డి గారు, విద్యార్థి నాయకులు ఎర్ర దిలీప్ గారు, బండి రమేష్ గారు ,వివిధ గ్రామాల నాయకులు, లీడర్లు పోలీసు అమరవీరుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు...

## సుప్రీం కోర్టు లో న్యాయతీర్పుకు

# సమయం ఆసన్నం అయ్యింది

**లంబాడాలపై సుప్రీంకోర్టులో న్యాయం తీర్పుకు సమయం ఆసన్నమైందని,త్వరపడి ఆదివాసీల సభలు సమావేశాలు, జరిపి ఆదివాసీల ఉద్యమ భాలాన్ని తెలియజేయడానికి భద్రాచలంలో ధర్మ యుద్ధ సభకు పిలుపు నిచ్చామన్నారు. సుమారు లక్ష మంది ఆదివాసులతో జయప్రదం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియ జేశామని అన్నారు. అంతటితో ఆగకుండా 9 తెగలను కనెక్ట్ చేయడం కోసం నిర్వీరామంగా ఆదిలాబాద్ చేరుకున్నానని యాపలగడ్డ దండారి ఉత్సవాల్లో పాల్గొని ఐక్యకార్యాచరణ భవిష్యత్తు కార్యక్రమాలను తెలియజేస్తున్నానని అన్నారు, ఆదిలాబాద్ ఆదివాసీలతో ఉద్యమ నిబద్ధతే నాలో జ్ఞానోదయాన్ని కలగజేసిందని, అదే స్ఫూర్తి తో భద్రాద్రి ఉమ్మడి జిల్లా ఆదివాసీలను ప్రభావితం చేసి ఐక్యతకు నాంది పలికాను అని ఆదివాసీ 9 తెగల సమన్వయకర్త 9 తెగల సమన్వయకర్త, ఆదివాసి జాక్ చైర్మన్ చుంచు రామకృష్ణ అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని ఏపలగడ్డ దండారా రా ఉత్సవాల్లో చుంచు రామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ...**

- త్వరపడి మనం ఆదివాసి సభలు సమావేశాలు ఏర్పాటుచేసి ఒక్కతాటి పైకి తేవడం కోసమే భద్రాచలం ధర్మయుద్ధసభ ఏర్పాటుచేసాం -సభ సుమారు లక్ష మందితో సక్సెస్ అయ్యింది
- ఇదే అదును అలస్యంచెయ్యొద్దు అనే ఉద్యేశ్యం ఇంకో పార్వ్యము ఏమీ లేదు
- 2017 లో హైదరాబాదులోని సరూర్ నగర్ సభలో ఆదిలాబాద్ ఆదివాసీల ఉద్యమ నిబద్ధతతే నాలో జ్ఞానోదయం కలిగించింది, ఫలితంగా 9 తెగల సమన్వయకర్తగా 5 ఐదు రాష్ట్రాలను ఐక్యతకు నడుం కట్టాను
- ఆదివాసీల్లో రాజకీయ నాయకులు సంఘాలు ఎన్నైనా ఉండని, ఆదివాసి కోయతుర్ ధార్మిక సంస్కృతి పునరుద్ధరణ వేదికగా 9 తెగలను ఐక్యం చేసి లంబాడీలను ఎస్టీ జాబితానుండి తొలగించడానికి నడుం కట్టాను
- రచ్చకోట జాలిష్ రావ్ పంద్రం మహరాజ్ దీవెనలు నన్ను ముందుకు నడిపుస్తున్నాయి, ఆయనకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నాను
- ఆదివాసి జాక్ చైర్మన్, ఆదివాసి 9 తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణ







**తొలి సమయం డెస్క్ హైదరాబాద్/ ఆదిలాబాద్/ యాపలగడ్డ అక్టోబర్ 21:**

ఆదిలాబాద్ చేపల గడ్డలో దండా రి ఉత్సవాలను ఏర్పాటు చేసి నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన సార్ మెడి ఆత్రం సోనెగా దాదా, మందాడి భీమ్రావు దాదా, ఆధార్ సొసైటీ సభ్యులు ఆత్రం చలపతిరావు, దేవరీ శ్రీరామ్ మనోహర్ దాదా, ఇంకా నన్ను ముందుకు నడిపించే దాదాలకు. మరియు ఆదివాసీల తరుపున చారిత్రక ఉద్యమానికి పునాదిగా నన్ను వెన్ను తట్టి నిలబెడుతున్న రెచ్చకోట జాలిస్ రావ్ పంద్రం మహారాజ్ కు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని జాక్ చైర్మన్ చుంచు రామకృష్ణ అన్నారు..ఏపల లగడ్డ దండోరా ఉత్సవంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసి 9 తెగల స్థితిగతులను కండ్లకు కట్టినట్టుగా వివరించారు, లంబాడాలు ఎస్టీ జాబితాలో చేరిన 49 సంవత్సరాల నుండి ఆదివాసి యువత నిర్వీర్యమై పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు, మన పిల్లలకు రావలసిన విద్య ఉద్యోగ అవకాశాలు తన్నుకపోతున్నారని, లంబాడాలు వేల సంఖ్యలో డాక్టర్లు యాక్టర్లు సైంటిస్టులు పోలీస్ ఆఫీసర్లు కానిస్టేబుల్ హెూంగార్డులు అంగన్వాడీలు ఆయాలు, చివరకు ఆరోగ్య కార్యకర్తలు చివరకు అటెండర్లు స్వీపర్స్,అయ్యారన్నారు, ఆదివాసీ పిల్లలు, పోషకాహర లోపం తో మృత్యుత పడుతున్నారని అన్నారు.కార్పొరేట్ వ్యాపారాలుగా బడా కాంట్రాక్టర్స్ గా అవతారం ఎత్తి, ఆర్థికంగా పరిపుష్టి అయిన లంబాడాలు మిగతా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల సామాజిక ఆర్థిక పరిస్థితులపై అవాంచిత ప్రభావన్నీ చూపెడుతూ.. అసమతుల్యతకు కారణం అవుతున్నారని అన్నారు. మన ఆదివాసీల్లో సంఘాలు, రాజకీయ పార్టీలు దృక్పదాలు అభిప్రాయాలు భావజాలాలు ఏవైనా సరే అంతిమంగా ఆదివాశీలం ఐక్యత అనివార్యం అన్నారు, మన ఆదివాసీలను ఏకం చేయడానికి పహాండీ పాడ్ కృపార్ లింగో దేవుడు ఉన్నాడు ఇప్పుడు ఎవరున్నారు అని ప్రశ్నించారు. మంచికి చెడుకు వెలుగుకు చీకటికి, అవినీతికి దోపిడీకి వ్యతిరేకంగా బోధించే గతంలో ఆదివాసీల్లో గురువులు ఉండేవారన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని అన్నారు. అందుకే నేను సరూర్ నగర్ లో జరిగిన ఆదివాసీ ఉద్యమ సభలో ప్రేరణ పొందాను అప్పటి నుండి భద్రాచలంలోని ఐదవ షెడ్యూల్ భూభాగం నుండి ఆదిలాబాద్ రచ్చ కోట వరకు నేను ఆదివాసీ గొంతుకనై, ఆదివాసిఆదివాసీ దార్మిక సంస్కృతి పునరుద్దరణ అంశాన్ని వేదికగా చేసుకుని 9తెగల ఆదివాసీలను ఐక్యం చేయడానికి కంకణం కట్టుకొని ఎండ, వాన, చలి, అనక, రాత్రింబవాళ్ళు నిద్రాహారాలు మాని గాలిలో దూలిలో సుడిగాలి ప్రయాణాలు చేస్తున్నానని,ఉద్వేగానికి గురయ్యారు. నన్ను ఆదివాసీ దేవుళ్ళు సమ్మక్క సారక్క జంగుబాయి మాత కృపతో నడుస్తున్నాని అన్నారు. దైవ కార్యక్రమానికి ఏ రకమైన స్వార్ధచింతన మదిలో ఉన్నా కానిముందుకు పోలేమని అన్నారు.. మన ఆదివాసీ సంఘాలు ఎప్పటికీ మన సభలు సమావేశాలను విందులు వినోదాలు, ఎంజాయ్ మెంట్, గా భావిస్తూ మన భవిష్యత్తును ప్రశ్నర్ధకం చేస్తున్నారని, అందుకే మనం ముందుకు పోలేక 49సంవత్సరాలుగా నిస్సహాయత లో కొట్టుమిట్టడుతున్నామని అన్నారు జనం ఎప్పుడు ఇప్పుడా అని చూస్తున్నారని ఆదిలబాద్ సభ కోసం వెయ్యి కండ్లతో చూస్తున్నారని అన్నారు.. దీపావళి చెడుని ప్రాలద్రోలి మంచిరోజుగా పండుగ చేసుకునే పవిత్ర పండుగ అన్నారు.కేస్లాపూర్ సమావేశంలో పాల్గొని ఉద్యమ వివరాలు తెలియ జేస్తాను అన్నారు 2019 లో ఢిల్లీ రాం లీలా మైదాన్ లో రచ్చకోట మహరాజ్ నన్ను ఆదిలాబాద్ సోయం బాబురావు దాదాకు కనెక్ట్ చేసారు అన్నారు, అప్పటి నుండి నేను కంటికి కునుకు లేకుండా సర్వ వ్యక్తిగత జీవితాన్ని తృణప్రాయం చేసి ఆదివాసీల ఐక్యతే ద్యేయంగా ఆదిసి ధార్మిక పునర్ వ్యవస్తీకరణకు మడమ తిప్పకుండ ప్రయత్నం చేస్తున్నాని అన్నారు

## ఆదమరిస్తే అంతే సంగతి

### ప్రమాదకరంగా కృంగిపోయిన మూలములుపు రోడ్డు

సుజాతనగర్ తొలి సమయం అక్టోబర్:21భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రం నుండి సీతంపేట బంజార వైపు వెళ్లే రహదారి ఎద్దుల వాగు బ్రిడ్జి ప్రాంతంలో మూల మలుపు తిరిగే రోడ్డు కృంగి గుంతలు పడి వాహనదారులకు బాటసారులకు ప్రమాదకరంగా మారింది చీకటి పడితే ప్రమాదం అంచున ప్రయాణం చేయాల్సిన పరిస్థితి కనీసం అధికారులు సూచనల బోర్డులు గాని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు గాని చెయ్యకపోవడంతో వాహనదారులు బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని ఈ



సమస్యను వెంటనే గుర్తించి మూల మలుపు రోడ్డు మరమ్మత్తులు చేపడతారని ప్రజలు ఎదురుచూస్తున్నారు



